## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది : 26.05.2018.**

## మహానాడు బందోబస్తు సందర్భంగా సిబ్బంది మరియు అధికారులకు సూచనలు

విజయవాడ, తాడిగడపలోని సిద్ధార్థా ఇంజనీరింగ్ కళాశాలలో రేపు అనగా ది.27.05.2018 నుండి ది.29.05.2018 వరకు మూడు రోజుల పాటు తెలుగుదేశం ప్రభుత్వ నిర్వహించ నున్న మహానాడు కార్యక్రమాన్ని పురస్కరించుకుని నగరం నుండే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి మరియు ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తెలుగు దేశం పార్టీ నాయకులు, వి.ఐ.పిలు, వి.వి.ఐ.పిలు, ఎమ్.ఎల్.ఎలు, ఎమ్.ఎల్.సిలు, ఎమ్.పిలు మరియు కార్యకర్తలు మహానాడు కార్యక్రమానికి విచ్చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి స్వీయ పర్యవేక్షణలో విజయవాడ నగర పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మహానాడు పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు ది.26.05.18న సిద్ధార్థా ఇంజనీరింగ్ కళాశాల మైదాన ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతీ రాణా ఐపిఎస్ గారు, లా & ఆర్డర్-1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, అడ్మిన్ డి.సి.పి శ్రీ బ్రహ్మారెడ్డి గారు బందోబస్తులో పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా బందోబస్తు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి, ప్రమాదాలకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. మహానాడు బందోబస్తు డ్యూటీ నిర్వహిస్తున్న సమయంలో ప్రదానంగా వి.ఐ.పిలు, వి.వి.ఐ.పిలు, ఎమ్.ఎల్.ఎలు, ఎమ్.ఎల్.సిలు, ఎమ్.పిలు, ప్రజా ప్రతినిదులు, రాజకీయ నాయకులు, కార్యకర్తరు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేయుచున్న సందర్భంగా ప్రతి ఒక్కరు బందోబస్తు విధులు క్రమశిక్షణతో, అప్రమత్తంగా వ్యవహరించి ఆయా ప్రాంతాల్లో మర్యాద పూర్వకంగా, స్నేహ పూర్వకంగా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలియజేశారు.

--xx--